AP 4PG 12 11 2025 WEDNESDAY qxp_Layout 1 12-11-2025 06:08 AM Page 2



## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. నంద్యాల జిల్లా అబ్దుల్లాపురం గ్రామ వాస్తవ్యులు వీరాపురం కళావతి, ఆమె పెద్ద కుమారుడు వీరాపురం సునీల్, భార్య కీర్తన, చిన్న కుమారుడు సీమోన్ , మనవరాలు తనుషా, మనవడు చర్విక్ వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులకు, వృద్ధులకు చిన్న బిడ్డ తనూష పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు

## రాయలచెరువులో నూరు శాతం పన్నులు వసూళ్లపై ప్రణాళిక



యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు గ్రామపంచాయతీ పరిధిలో పన్నుల వసూళ్లు 100 శాతం సాధించేందుకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని డి ఎల్ డి వో విజయలక్ష్మి తెలియజేశారు. గ్రామంలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, సచివాలయ సర్వేలు, అలాగే పంచాయతీ పన్నులు మరియు ఇతర చెల్లింపులు ఆన్లైన్‌లోనే సులభంగా చెల్లించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎల్‌డీవో శ్రీమతి విజయలక్ష్మి సూచించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, శుభ్రతా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీమతి శశికళ గారు, పంచాయతీ కార్యదర్శి సాయి అరుణ్ కుమార్ గారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రీ సర్వే సమస్యలపై రైతులతో అధికారుల సమావేశం



యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
యాడికి మండలంలో రీ సర్వే పూర్తయిన రాయలచెరువు, ఓబులాపురం, కుందనకోట గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాలకు సర్వేయర్ సాయి హాజరయ్యారు . రీ సర్వే తర్వాత వచ్చిన భూవివాదాలను రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభల్లో గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్



ఉరవకొండ, నవంబర్ 11 (అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. పావని ఆధ్వర్యంలో ఈ రోజు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై రిస్క్ గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సమావేశ పరిచి వారికి గర్భస్థ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మంచి పోషకాహారం భుజించాలని వివరించారు. రక్తహీనత కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి. షఫీ మాట్లాడుతూ నెలలు నిండకనే పిల్లల పుడితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అని కావున మంచి ఆహారం తగిన శారీరిక మానసిక ప్రశాంతత వ్యాయామం అవసరం అని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లు రాకుండా చేసుకోవాలని పిల్లల మధ్య ఎడం పాటించాలని సూచించారు
ఈ కార్యక్రమంనకు వచ్చిన గర్భిణీ స్త్రీలు హెల్త్ సూపర్వైజర్ శేఖర్ మరియు స్టాఫ్ నర్స్ సునీతా సామూహిక సీమంతాలు నిర్వహించి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్నర్సులు సునీత, అనిత జీనాతున్నిసా ఫార్మాసి ఆఫీసర్ మంగమ్మ ఎల్టి ప్రసాద్ సూపర్వైర్లు శేఖర్ స్వర్ణలత సి హెచ్ ఓ లు ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొన్నారు

## అంగన్వాడిలో సమయా..పాలన పాటించరా ...?

- మధ్యలోనే విధులు దుమ్మా
- ఇష్ట రాజ్యాంగ విధులకు హాజరు
- టీచర్లకు వత్తాసు పలుకుతున్న సూపర్వైజర్




కూడేరు, నవంబర్ 11 (అనంత ప్రభ)
కూడేరు మండలంలో అంగన్వాడి కేంద్రాల పట్ల కొందరు టీచర్లు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మధ్యలోని విధులకు దుమ్మా కొట్టి ఆఫీస్ పని మీద వెళుతున్నట్టు ప్రజలకు భ్రమలు కలిగించి అంగన్వాడీ కేంద్రంలో అటెండ్స్ రిజిస్టర్లలో లీవ్ లెటర్ లేకుండా విధుల నుండి అర్ధాంతరంగా మధ్యలోనే వెళ్లిపోవడం పలు సమస్యలకు తావిస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేస్తే అంగన్వాడీ టీచర్ మాత్రం పిల్లల ఆలన పాలన లేకుండా అర్ధాంతరంగా పలు మీటింగులు ఉన్నాయంటూ మధ్యలోనే విధులనుండి వెళ్ళిపోతుఉన్నా.. అడిగే నాధుడే కరువయ్యారు. కాగా అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ మాత్రం చూసి చూడనట్లు బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

## రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమము






యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి ఆదేశాల మేరకు యాడికి మండలము రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమమును రాయల చెరువు మెడికల్ అధికారులు డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హైరిస్క్ గర్భిణీలకు వివిధ రకాల రక్తపరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. గర్భిణీలకు ప్రముఖ పారిశ్రామికవేత్త రంజిత్ ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్ సాయిలతకు జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి రక్తపరీక్షలు తప్పనిసరిగా చేయాలని సూచించారు. అదే విధంగా డైరీ, ఎం.ఎఫ్.టి, పెండెన్సీ చార్ట్‌లను తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి వద్ద డిపిఎమ్ఓ రామచంద్ర ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగబోయే లెప్రసీ సర్వే గురించి బ్యానర్లు, గోడపత్రాలను యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సర్వేలో ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి లెప్రసీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ రామచంద్ర, సి.హెచ్.ఓ జుబైదా మేడం, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, స్థానిక ప్రజలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## విజన్ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం




యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని విజన్ హైస్కూల్‌లో భారత తొలి విద్యాశాఖామంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు 1888 నవంబర్ 11న జన్మించి స్వీయ విద్యాభ్యాసం ద్వారా విజ్ఞాన సంపదను సంపాదించారని, ఆల్ హిలాల్ పత్రికను స్థాపించి దేశ ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని నింపారని తెలిపారు. ఆయన రచనలకు బయపడి బ్రిటిష్ ప్రభుత్వం ఆ పత్రికను కలకత్తా నుండి నిషేధించిందని, అలాగే హిందూ ముస్లిం ఐక్యత కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని వివరించారు. స్వాతంత్ర్యం అనంతరం భారత తొలి విద్యాశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, దేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, అనేక కళాశాలలు, విశ్వవిద్యాలయాలను స్థాపించారని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు, భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి విద్యా సేవల ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఆర్ఎంపి వైద్యుడి వైద్యంతో బాధితుడికి రియాక్షన్



యాడికి, నవంబర్ 11 (అనంత ప్రభ)
ఒక ఆర్ఎంపి వైద్యుని వైద్యము వలన పేషెంట్ కు రియాక్షన్ అయిన సంఘటన యాడికి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ప్యాపిలి మండలం కౌలుపల్లె గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డికి మోకాళ్ల నొప్పులకు వేసిన ఇంజక్షన్ల కారణంగా కాలికి బొబ్బలు రావడంతో ఆర్ఎంపి వైద్యుడితో వాగ్వాదం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు దాదాపు నెల రోజుల క్రితం యాడికిలో వైద్యం చేస్తోన్న ఆర్ఎంపి వైద్యుడు శంకరయ్యను సంప్రదించానని, ఆయన రెండు ఇంజక్షన్లు వేసి, కొన్ని మందులు ఇచ్చారని పేర్కొన్నాడు. కొద్ది రోజులకే కాలికి బొబ్బలు రావడంతో మరొక వైద్యుణ్ని సంప్రదించగా, ఆర్ఎంపి వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ మందుల వల్ల రియాక్షన్ జరిగిందని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఇప్పటికే చికిత్సకు వేల రూపాయలు ఖర్చయిందని, ఇంకా చికిత్స కొనసాగుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా, చివరికి ఆర్ఎంపి వైద్యుడు బాధితుడి చికిత్స ఖర్చు తానే భరిస్తానని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. సదరు వైద్యుడిపై గతములో డీఎంహెచ్ఓ ఈ.బి.దేవి ప్రథమ చికిత్స కేంద్రాన్ని విజిట్ చేసి స్థాయికి మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ, ఆయన ఇంకా వైద్యం కొనసాగిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్హత లేకుండా వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు

## గణేకల్లు గ్రామంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



ఆదోని, నవంబర్ 11 (అనంత ప్రభ)
ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో బంగారమ్మ అవ్వ, సవారమ్మ అవ్వ, మారెమ్మ అవ్వల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పూలతో, మంగళ వాయిద్యాలతో దేవతల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి దేవాలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, సర్పంచ్ భర్త మల్లారెడ్డి, ఎంపిటిసి భర్త ఉచ్చిరప్ప, నాయకులు లక్ష్మయ్య, చిన్న ఎల్లప్ప, నాగిరెడ్డి, ఎర్రిస్వామి తదితర గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉదిరిపికొండ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కూడేరు, నవంబర్ 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఉదిరిపోకొండ గ్రామంలో మంగళవారం రోజున పొలం పిలుస్తుంది" కార్యక్రమం రైతు సేవా కేంద్రంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు పంటలలో తెగుళ్ల నియంత్రణ, పంట నమోదు ఈ కేవైసీ మరియు పంటల పోషక నిర్వహణ పై అవగాహన కల్పించబడింది. ప్రత్యేకంగా ఆముదం పంటలో పచపురుగు మరియు పొగాకు లద్దె పురుగు నియంత్రణ కోసం ఎమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరాకు 200 నీళ్లలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి, అలాగే కంది పంటలో చీడపురుగుల నియంత్రణకు సరైన మందుల వినియోగం గురించి రైతులకు వివరించారు., సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడం, మరియు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యతపై సూచనలు చెయ్యటం జరిగింది.

## అండర్ 14 బ్యాట్మింటన్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదోని భాష్యం -2 విద్యార్థులు



ఆదోని, నవంబర్ 11 (అనంత ప్రభ)
ప్రిన్సిపల్ రవి ప్రకాష్ జిల్లాస్థాయిలో నంద్యాల జిల్లాలో నిర్వహించిన అండర్ 14 బ్యాట్మింటన్ భాష్యం విద్యార్థులు ఏడవ తరగతి చదువుతున్న నిజాముద్దీన్ మరియు 9వ తరగతి చదువుతున్న నిస్సి ప్రతిభ కనబరిచి పథకం సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా అభినందన అభినందిస్తూ ఈ విజయాలు కేవలం ఆటల్లో భాగంగా మాత్రమే కాదు మన సమాజంలో మహిళలు పాత్రను కూడా భాష్యం పాఠశాలలో చదువుతోపాటు క్రీడ రంగంలో కూడా సహకరిస్తున్నారు ఎందుకంటే బ్యాట్మింటన్ లో ఆడడం అంటే కేవలం స్పోర్ట్స్ మాత్రమే కాదు అది లక్ష్యాలను సాధించడం కష్టాలను అధిగమించడం మరి ఎప్పుడు గెలిచే స్ఫూర్తితో ఉండడం వంటివి ప్రిన్సిపల్ రవి ప్రకాష్ మాట్లాడారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి హెచ్ఎం మహేశ్వరి, పి.టి మాస్టర్ బలరాం మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## లత్తవరం గ్రామం లో చర్చ్ ప్రతిష్ట దినం



ఉరవకొండ, నవంబర్ 11 (అనంత ప్రభ)
మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో

1. రెవ రెంట్ ప్రసాద్ పాస్టర్ గారు. విజయ కుమారి అమ్మగారు.
2. రెవ DC దేవదానం పాస్టర్ గారు.
3. రెవ డి లాజరస్ పాస్టర్ గారు ప్రమీలమ్మ గారు గుంతకల్.
4. M. జేకరయ్య, ఎలిషమ్మ.
5. ఏసన్న ట్రెజరర్ వజ్రకరూర్.
6. డేవిడ్ సంఘం పెద్దలు వజ్రకరూర్.
7. రవి జాయింట్ సెక్రెటరీ వజ్రకరూర్.
8. రాజు సంగం పెద్దలు, వజ్రకరూర్.
9. E చంద్రశేఖర్, లత్తవరం C.S.I సెక్రటరీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బోధపాటి గోవిందప్ప గారు పాల్గొన్నారు. సంఘం తరపున ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సందీప్, బాబు, విజయ్ సార్, మినీపయ్య మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ.శ్రీ. బంగారమ్మా దేవాలయం నకు యాభై వేలు విరాళం అందించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి.



ఆదోని, నవంబర్ 11 (అనంత ప్రభ)
ఆదోని మండలం గనేకల్ గ్రామములో ఈరోజు ప్రతిష్టించిన బంగారమ్మ గుడిని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలతో మాట్లాడుతూ మీరందరూ కలిసి ఐకమత్యంతో ఉండి ఇంతమంచి దేవస్థానము నిర్మించినందుకు మిమ్మల్ని అందరినీ అభినందిస్తున్నాను అని ఎమ్మెల్యే పార్థసారథి గ్రామ ప్రజలను అభినందనలు తెలిపారు. అనంతరం దేవస్థాన నిర్వహన ఖర్చుల కోసం తనవంతుగా 50 వేల రూపాయలు విరాళం గ్రామ పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, మధుసూదన శర్మ గనేకల్ బిజెపి నాయకులు పెద్ద కొండయ్య, చిన్న కొండయ్య, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఒక్కటూవా దివిజన్ లో వై. ఎస్. ఆర్. పార్టీఆధ్వర్యంలో కోటి సంతాకాల సేకరణ



అనంతపురం, నవంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ఒక్కటూవా దివిజన్ మహాత్మా గాంధికాలనీ (ఎర్రనెలకొట్టాల ) నందు వై. ఎస్. ఆర్. పార్టీ ఆధ్వర్యంలోఆంధ్రప్రదేశ్ లో 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం దానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధీనంలో వుండాలని వై. ఎస్. ఆర్. పార్టీ నాయకులు మరియువిద్యార్థులు ఈ కోటి సంతకాల కార్యక్రమంలో పెద్దఎత్తునపాలుగొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజకుమార్, వీర, మైనద్దీన్ వెంకట్రాముడు ఇతర కాలనీ ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుగోన్నారు.

## ఎన్ జి జి ఓ మహిళా విభాగ అధ్యక్షులుగా - చంద్రకళ



రాయదుర్గం, నవంబర్ 11 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాయదుర్గం యూనిట్ మహిళ విభాగం అధ్యక్షులుగా ఎస్కే. చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్లో నేడు జరిగిన ఎన్నికల్లో జిల్లా మహిళా అధ్యక్షులు జిమ్మిలా బేగం ఎన్నికల నిర్వహించారు జీ శ్వేత( సచివాలయం), ఎం. లిజీ( మున్సిపాలిటీ) సుచిత్ర (స్టాంప్స్ అండ్ రిజిస్టర్) ఎం. కోల్లమ్మ( ఆరోగ్యశాఖ) బి సరోజ( సచివాలయం) డి ఉమారాణి( శిశు సంక్షేమ శాఖ) కార్యవర్గం ఎంపికైనట్లు ఎన్నికల అధికారి జెమిలా బేగం, రాయదుర్గం ఎన్జీవో అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రకటించారు .. మహిళా ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేస్తానని అధ్యక్షులు చంద్రకళ తెలిపారు

## ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ రెడ్డి



బొమ్మనహాల్, నవంబర్ 11 (అనంత ప్రభ)
మంగళవారం బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరు గ్రామంలో వన్నూరు స్వామి తాత దర్గా సమాధిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు రాష్ట్ర జాయింట్ సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథ రెడ్డి. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అందరు దర్శించుకోవడం జరిగింది

## ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంఖుస్థాపన కార్యక్రమం



అనంతపురం, నవంబర్ 11 (అనంత ప్రభ)
ఈ రోజు అనంతపురం నగరంలోని జెఎన్టీయూ మార్గంలో ఉన్న సిరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్మించబడనున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది.
ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.16 కోట్ల నిధులు మంజూరై, సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం ప్రారంభమైంది. ఇది అనంతపురం పరిశ్రమ రంగ అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడనుంది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %ద% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ ఓ. ఆనంద్ గారు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వెంకటశివుడు యాదవ్ గారు, నగరపాలక సంస్థ 24వ వార్డు కార్పొరేటర్ శ్రీ రామాంజనేయులు గారు, ఆర్డీవో శ్రీ కేశవనాయుడు గారు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీ నాగ కుమార్ గారు, మేనేజర్లు శ్రీ సాయి సాగర్, శ్రీ శివమోహన్ కృష్ణ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ నరసింహులు గారు మరియు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3.5లక్షలతో వైద్య సేవ



రాయదుర్గం, నవంబర్ 11 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3.50లక్షలతో వైద్యం చేయించుకోటానికి అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాయదుర్గంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బాధిత కుటుంబానికి అందచేశారు. గుమ్మగట్ట మండలం, గలగల గ్రామానికి చెందిన నాయకుల శివమ్మ కు అత్యవసర చికిత్స అవసం–మైంది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్స్ విభాగం రోగిని పరిశీలించి చికిత్సకు అవసరమైన అంచనా కాపీలను అందించింది. ఆర్థిక సాయం పై ముఖ్యమంత్రి సహాయనిది కార్యాలయానికి ఎమ్మెల్యే సిఫార్సు చేశారు. ప్రభుత్వం నుండి రూ. 3,50,400/ వరకు ఆమోదం తెలిపింది. రోగికి అవసరమైన చికిత్స వెంటనే అందించి, రోగి డిశ్చార్జ్ అయిన తొంభై (90) రోజుల్లో అసలు బిల్లులు, మంజూరు పత్రం సమర్పించవలసిందిగా స్విమ్స్ యజమానాన్ని కోరింది. సదరు మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ విభాగం ద్వారా నేరుగా ఆసుపత్రికి విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, నాగరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి. చిన్న క్రిష్ణ, గుమ్మఘట్ట మండల అధ్యక్షుడు ఐ టిడిపి రవిచంద్ర,గలగల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం యూనిట్ ఏపీ ఎన్ జి జి ఓ అధ్యక్షులుగా - కేంచే లక్ష్మీనారాయణ



రాయదుర్గం, నవంబర్ 11 (అనంత ప్రభ)
యూనిట్ ఏపీ ఎన్ జి జి ఓ అధ్యక్షులుగా కంచె లక్ష్మీనారాయణ ఏడవ సారి ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవో హోం లో ఎన్నికల అధికారి వెంకటేష్ బాబు ప్రకటన చేశారు. రాయదుర్గం యూనిట్ పరిధిలోని ఎన్జీవో శాఖలో 11 పోస్టులకు గాను నామినేషన్లు కోరగా 11 నామినేషన్లు దాఖలైనట్టు ఆయన తెలిపారు. నామినేషన్ వేసిన 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు అధ్యక్షులుగా కె%శీ%చే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్కే కిషోర్ బాబు సహాధ్యక్షులుగా రామాంజనే–యులు( ఆరోగ్యశాఖ) ఉపాధ్యక్షులుగా కే వీరేష్ (విద్యాశాఖ) డాక్టర్ శ్రావణ్ కుమార్ (వైద్యశాఖ) పి రవికుమార్ (సచివాలయ శాఖ) సహ కార్య దర్శులుగా గంగాధర్ గౌడ్ ,హనుమాన్ జి రావు( ట్రెజరీ శాఖ) వై కృష్ణమోహన్ (మైనర్ ఇరిగేషన్ )ఏ ఎల్ పద్మావతి( మహిళా శిశు సంక్షేమ శాఖ) వై సురేష్ ( మినిస్ట్రీ రియల్ )ఎన్నికైనట్లు ప్రకటించారు మూడేళ్ల కాలపరిధి ఈ కార్యవర్గానికి ఉంటుందని తెలిపారు

## అనంతకు 'సంతకాల సేకరణ' ప్రతుల అందజేత




అనంతపురం, నవంబర్ 11 (అనంత ప్రభ)
కూటమి కుట్రల్లో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంకు రాష్ట్ర వ్యాక్తంగా ప్రజల్లో విశేష స్పందన వస్తోంది. అందులో భాగంగా అనంతపురం నగరంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా చేస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం నగరంలోని 12, 19, 50వ డివిజన్ ల నాయకులు మంజునాథ్, అనుదీప్ రెడ్డి, కార్పొరేటర్ శేఖర్ బాబు లు స్థానిక నాయకులలో వచ్చి ఆయా డివిజన్ లలో చేయించిన సంతకాల ప్రతులను కలిసి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి సమర్పించారు.

## డ్వాక్రా బజార్ పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రుల బృందం




పుట్టపర్తి, నవంబర్ 11 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజార్– 2025 ప్రచార వాల్ పోస్టర్లను రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివ–ర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖమాత్యులు సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డిలు.. రాష్ట్ర రవాణా ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు, రాష్ట్ర పర్యాటక యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, డిఐజి షిమోషి బాజ్పై, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జెసి మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెస్ రాజులతో కలిసి మంత్రుల బృందం ఆవిష్కరించింది. స్థానిక శిల్పారామంలో ఈనెల 15 నుండి 25 వరకు స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారులు తయారుచేసిన చేనేత హస్త కళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు డ్వాక్రా బజార్లో అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ప్రతిరోజు సంగీత నృత్య ప్రదర్శనలు శిల్పారామంలో ఉచితంగా నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..

లివర్ ఫెయిల్ అయితే, మన బాడీలో చాలా పనులు జరగవు. ఫ్యాటీ లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శరీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి.
ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి.
శ్వాస తీసుకుంటూ వదలండి.


నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com